## XIII TALENT SHOW (5-02-1991)

*Venue: VHS, Armoor*

Chief Guest : **Sri P. PRABHAKAR RAO** *(Dy. Educational Officer.)*

Presided by : **Sri P. SURENDER REDDY** *(Branch Manager) United India Insurance Company, Ltd, Kamareddy*

Guest of Honour : **Dr. R. VIVEKANAND**



*Guard of honour to Chief Guest* ***Sri P. Prabhakar Rao*** *(Dy. Educational Officer.)*






***Sri P. Prabhakar Rao*** *(Dy. Educational Officer.),*
***Sri P. Surender Reddy*** *(Branch Manager) United India Insurance Company, Ltd, Kamareddy,*
***Dr. R. Vivekanand***

**ఉత్తమ జర్నలిస్టుకు అవార్డు ప్రకటించిన విజయ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్:**
**అమృతలతతో ఇంటర్వ్యూ.....**

**జర్నలిస్టుకి అవార్డ్ ప్రకటించడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి ?**

ఉపాధ్యాయులు విద్యార్థుల్ని ఎలా ఎజుకేట్ చేస్తున్నారో జర్నలిస్టులు నేటి సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై విశ్లేషిస్తూ.... తమ ఆర్టికల్స్ ద్వారా పాఠకులను, సొసైటీని ఎజుకేట్ చేస్తున్నారు. కాబట్టి జర్నలిస్టులను కూడా ఉపాధ్యాయులుగా భావించి మా ఐడియల్ ఎజుకేషన్ సొసైటీ తరపున ఈ అవార్డు ప్రకటించడం జరిగింది.

**నేటి జర్నలిజం మీద మీ అభిప్రాయం?**

ఒకప్పుడు పేపర్లో వచ్చేవార్తలన్నీ వాస్తవాలే అనుకునే విధంగా పేపర్లుండేవి! జర్నలిస్టులు అలా శ్రమించేవాళ్ళు ! సేన్సేషనల్ న్యూస్ పేర - ఏదో ఒకటి రాసే కొంతమంది జర్నలిస్టుల మూలంగా ఇప్పుడొస్తున్న వార్తల పట్ల చాలమంది సందేహం వ్యక్తం చేయడం జరుగుతోంది.

ఇప్పటి జర్నలిస్ట్‌లు ముందుగా జర్నలిజం చదివి జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలని నా కోరిక.

**నేటి విద్యకీ జర్నలిజానికీ ఎలాంటి సంబంధం వుండాలని మీరు భావిస్తారు?**

పత్రికలలో విద్యార్థుల్ని ఎజుకేట్ చేసే ఆర్టికల్స్ విరివిగా రావాలనీ - విద్యార్థులు ఆయా అంశాలని సేకరించి, ఆకలింపు చేసుకోనేలా ఉపాధ్యాయులు దోహద పడాలనీ !

**జలపాతం**
**తేదీ : 4-2-1991**

**1/91**



టాటా !

# అన్నింటికీ ఆధారం విద్యే

**డిప్యూటీ డి.ఇ.ఓ ప్రభాకర్ రావు:**

ఆర్మూర్, ఫిబ్రవరి 7 (టెలిన్యూస్): విద్య ప్రతి ఒక్కరిలో ఉత్తమ విలువల్ని పెంచి సహజ అభివృద్ధికి దోహదం చేస్తుందని విద్యను అభ్యసించకపోతే ఈ రోజుల్లో మనిషి ఒక వింత పశువులాగా కనిపిస్తాడని జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి శ్రీ.పి. ప్రభాకర్‌రావు అన్నారు.

మంగళవారం నాడు ఆర్మూర్ పట్టణంలో ఉత్తమ విద్యాసంస్థ విజయ్‌పబ్లిక్ స్కూల్ టాలెంట్ షో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులలో సృజనాత్మకశక్తిని బయటకు తీయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందనీ జిల్లాలో కొన్ని పాఠశాలలు తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాయని ఉత్తమ విద్యా విలువల్ని పోషిస్తున్నాయని అలాంటి పాఠశాలల్లో విజయ్‌పబ్లిక్ స్కూల్ ఒకటని శ్రీ రావు కొనియాడారు.

టాలెంట్‌షోకు అధ్యక్షతవహించిన యునైటైడ్‌ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ కామారెడ్డి బ్రాంచి మేనేజర్ శ్రీ.పి. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని స్కూల్లో చదువు తున్నాడుగా అని విద్యార్థిని నిర్లక్ష్యం చెయ్యకూడదన్నారు. స్కూల్ నుండి రాగానే తల్లిదండ్రులు శ్రద్ధతో విద్యార్థులకు హోంవర్క్ చేయించడమో, అర్థంకాని పాఠాలు చెప్పడమో చెయ్యాలని సూచించారు. విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యలోనే కాకుండా, ఆటల్లో కూడా ఎంతో ముందం జవేసిందని అందుకు 2 సార్లు హాకీలో 10వేల రూపాయల ప్రైజ్‌మనీ సాధించడం ఉదాహరణ అని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఆర్మూర్ ఐడియల్ ఎడ్యుకేషన్ సంస్థ కార్యదర్శి డాక్టర్ శ్రీ ఆర్. వివేకానంద్ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను పంచారు. పాఠశాల నివేదికను స్కూల్ ప్రిన్సిపాల్ గ్రేస్ స్టీవెన్ చదివారు. అతిథుల పరిచయం తార, వసంత చేశారు.

తరువాత 3 గంటలపాటు బాలికలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆర్మూర్ పెర్కిట్ అంకాపూర్, మామిడిపల్లి గ్రామాల నుండి ఈ కార్యక్రమానికి దాదాపు ఐదువేల మందికి పైగా హాజరయ్యారు.

'ఫన్నీమ్యాన్'తో మొదలైన ప్రదర్శన ప్రేక్షకులను నవ్విస్తూ... బాలబాలికలు అంతర్జాతీయ నృత్యాన్నిచేసి శభాష్ అనిపించుకున్నారు. ఇంగ్లీష్ నాటిక, ఫోక్ డ్యాన్స్‌లో తమ ప్రతిభ చూపించారు. 'రాగింగ్' అనే అంశంపై ప్రదర్శించిన నాటికలో ప్రతిఒక్క విద్యార్థినీ ఆలోచింప చేస్తుంది. తాగుబోతు భర్తకు తగినబుద్ధి చెప్పే జానపద నృత్యం ప్రదర్శించారు. 'బలె హోలే, హోలే, హోలె రె' అంటూ పాడుతూ చేసిన లంబాడీ డ్యాన్సు గిరిజన సంస్కృతిని తలపింపచేసింది. అత్యద్భుతంగా సాగిన ఈ నృత్యంలో 16మంది విద్యార్థినులు పాల్గొన్నారు. 'ఆదిమ జాతి' నృత్యం ఈ కార్యక్రమానికి హైలెట్. వారి వేషధారణలో చూపిన టీంవర్క్ ప్రశంసనీయం. ఈ కార్యక్రమాలన్నీ శ్రీమతి అమృతలత ఆధ్వర్యంలో జరిగాయి. చివరిగా కరాటే ప్రదర్శన మాస్టర్ భోజన్న నిర్వహించారు. ముక్కుపచ్చలారని విద్యార్థులు చేతులు, కాళ్ళతో, తలతో ఇటుకల్నీ, పెంకుల్నీ 'యాహూ' అంటూ పగలగొడ్తూంటే, ఉక్కులా తయారైన పిల్లల్ని చూసి ప్రేక్షకులు కరతాళధ్వనులు చేశారు.

**ఉదయం**
**తేదీ : 8-2-1991**

**2/91**

## విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పే 'విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్ 'షో'

నిజామాబాద్ ఆర్మూర్ లో పేరుగాంచిన విజయ్ పబ్లిక్ స్కూల్ 'టాలెంట్ షో' విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పేదిగా అద్భుతంగా వున్నాయి. ఆ స్కూల్‌లో చదివే పిల్లలు ఎంత ప్రతిభావంతంగా వున్నారో టాలెంట్‌షోలు చూసి చెప్ప వచ్చు. 'రాగింగ్' నాటిక పైకి నవ్వించినా లోపల విషాదం కలిగించే ఈ ప్రదర్శనను తీసుకోవచ్చు. ప్రతి సంఘటనలో వాస్తవికత స్పష్టంగావుంది.

నిజామాబాద్ లో ప్రదర్శించిన క్లాసికల్ డాన్స్ గణపతి ప్రార్థన బావుంది. పిల్లలు చాలా అందంగా కనిపించారు. 'చిలకా గోరింకా' ప్రేక్షకులను ఆకట్టుకుంది. రచయిత్రి అమృతలత రచన బావుంది. కవిత డైరెక్షన్ బావుంది. పాటసౌండ్ బాగాలేదు. పాటకంటే సౌండ్ ఎక్కువగా వుంది.

నిజామాబాద్‌లో ప్రదర్శించిన బంద్' అద్భుతమైన ప్రదర్శన ! రచయిత్రి అమృతలత కొచ్చిన ఆలోచనను ప్రశంసించాల్సిందే ! వర్తమాన సమస్యను చిత్రీకరించటంలో అమృతలత చాకచక్యం చూపించారు ! 'అన్న, నీ కాల్మొక్త బందు పెట్టకు. అయ్య, నీ బాంచెన్ మా కడుపు కొట్టకు....' డ్యాన్స్ పూటకో వ్యాపారం చేసుకునేవాళ్ల బాధను చూపించారు. ఆర్మూర్‌లో, నిజామాబాద్‌లో ప్రదర్శించిన లంబాడీ డాన్స్ చాలా బావుంది. అద్భుతంగావుంది.

'చక్కదనం చాలు నాకు' అనే పాట ద్వారా తాగుబోతు భర్త వ్యక్తిత్వాన్ని చిత్రీకరించి అటు వంటి భర్తలేకున్నా సరేననే వాస్తవాన్ని చిన్నపిల్లల ద్వారా చెప్పించడంలో అమృతలత, వసంత, కవిత కృతకృత్యులయ్యారు. 'పెర్కిట్ గంగు' అనేపదం మనప్రాంత పదం కనుక మనసును ఆకట్టుకుంది!

నిజామాబాద్ లో ప్రదర్శించిన హిందీ నాటిక బావుంది. 'కట్నం' మీద చెంప దెబ్బగా వుంది.

విద్యార్థులచే ప్రదర్శించిన డ్యాన్సులు బాగున్నాయి. అమృతలత రచన, కవిత, వసంత దర్శకత్వం మెరుగ్గా ప్రతిభావంతగా కన్పిస్తాయి.

నిజామాబాద్ కంటే ఆర్మూర్‌లో వేదిక నిర్మాణం చాలా బాగుంది. ప్రశాంతంగా వుండేలా అందంగా నిర్మించారు.

**జలపాతం**
**తేదీ : 18-2-1991**

3/91



జానపద నృత్యం.







ఊహ: సంగీత
కార్టూన్: బాబు

*About the promoter....*

She is ineffably an excellent composer of the wonderful tune called **'Vijay'**.



**-P. SUJATHA,** M.A.,M.Ed.,M.Phil.,L.L.B.